# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 16 జులై, 2024 | పేజీలు : 05


## కామిడి రత్నాకర్‌రెడ్డికు ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం జడల్పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జడలు పేట మాజీ సర్పంచి కామిడి రత్నాకర్ రెడ్డి పూ లమ్మ దంపతులు ప్రమాదవశాత్తు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కాగా, వారిద్దరూ హన్మకొండలోని అమృత న్యూరో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై డా.ప్రభాకర్ ను అడిగి తె లుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరారు.

## వరి సాగుకు సిద్ధమవుతున్న రైతన్న



ప్రజాపక్షం/గోవిందరావుపేట: గోవిందరావుపేట మండలంలో రైతన్నలు వరినాట్లు వేయ దానికి ఎంతో ఉత్సాహంతో సంసిద్ధమవుతున్నారు. గోవిందరావుపేట మండలంలోని లక్నవరం ఆయకట్టు క్రింద ప్రతి ఏటా ఖరీఫ్, రబీ పంటలు పండిస్తున్న రైతన్నలు ఈ ఏటా కూడా లక్నవరం ఆయకట్టును నమ్ముకొని ముందస్తు వానలకు తమ వరి పొలాలను సిద్ధం చేసుకొని ఎంతో ఉత్సాహంగా రైతులు మండలంలో నాటు మొదలు పెట్టారు. రైతులు అయితే లక్నవరం చెరువును నమ్ముకొని మోతాదుగా కురిసిన వర్షాల మీద ఆధారపడి రైతన్నలు పొలం పనులు ముమ్మరంగా సాగు మొదలు పెట్టారు. వర్షాకాలం వానలు ఇప్పటి వరకు మోస్తారు వర్షాలు కూడా నమోదు కాకపోవడం లక్నవరం చెరువులో నీళ్లు ఏ మాత్రం లేకపోవడం కొంత మంది భయాందోళనకు గురి చేస్తుంది. ముమ్మందు అధిక వర్షాలు నమోదైతే గాని లక్నవరం చెరువు నిండు కుండలాగా మారితే గాని రైతన్నలకు ఖరీఫ్, రబీ పంటలు రెండు చేతికి వీస్తాయని, వర్షాల కోసం రైతన్నలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు.

## కులగణన చేసే వరకు
# పోరాడుతూనే ఉంటాం

బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
బైరి రవికృష్ణగౌడ్



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్ అన్నారు. సోమవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికృష్ణగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డిలో బీసీలకు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కులగణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతంకు బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీనిచ్చిందని, ఇచ్చిన హామీని ఎన్నికల్లో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల ఐకాస ఆధ్వర్యంలో సమగ్ర కులగణన సాధన యాత్రను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ యాత్ర ఈ నెల 14న కామారెడ్డి నుంచి ప్రారంభమై కరీంనగర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17రోజుల పాటు ఉంటుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 18న హనుమకొండలోని హంటర్

తరువాయి 2లో

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు శ్రీజ



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ ఆదేశించారు. ఎంతో దూరం నుండి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్‌జిల తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్‌లో పెట్టవద్దని, వారం వారం ఫిర్యాదులు పరిష్కరించుకుంటు ముందుకు సాగాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 34, పింఛన్లకు సంబంధించినవి 6, 2 బిహెచ్‌కే సంబంధించినవి 8, ఇతర శాఖలకు సంబంధించినవి 27 మొత్తం 75 ఫిర్యాదులు వచ్చాయి. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, డిఎంహెచ్ఓ అప్పయ్య, డిసిఎస్ఓ రాంపతి, డిసిఓ సర్దార్‌సింగ్, ఎల్‌డిఎం రాజ్‌కుమార్, సిపిఓ ప్రకాష్, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి తుల రవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో
# 21మందికి గాయాలు



ప్రజాపక్షం/ కమలాపూర్: కమలాపూర్ మండల కేంద్రంలో కుక్కల దాడిలో 21 మంది గాయపడ్డారు. క్షతగాత్రులు మండల సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్నారు. మండల కేంద్రంలోని గొల్లవాడ కాలనీలో ఇంటి బయట నిలబడిన ఓ మహిళతో పాటు మరో ఐదుగురితో సహ 21 మందిపై వీధి కుక్క దాడి చేసింది. క్షతగాత్రులను కమలాపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన స్థానికుల్లో భయాందోళనకు గురి చేసింది. ఈ ప్రాంతంలో వీధి కుక్కల బెడదను నియంత్రించేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న కమలాపూర్ ఎంపిడివో గుండెబాబు బాధితులను పరామర్శించారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ఎంపిడివో బాబు హామీ ఇచ్చారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవేకు మా భూములు ఇవ్వం



ప్రజాపక్షం/పర్వతగిరి: నాగ్‌పూర్ నుంచి అమరావతి వరకు వేస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు తమ పంట పొలాలకు సంబంధించిన భూములను ఇవ్వమని మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన రైతులు కె. శ్రీనివాస్, సాంబయ్య, కె. రాములు, ఎన్. బిక్షపతి, ఎం. మదార్ తెలిపారు. సోమవారం పర్వతగిరి తహసీల్దారుకు గ్రీన్ ఫీల్డ్ హైవేను బ్రౌన్ ఫీల్డ్ హైవేగా మార్చాలని, లేనిచో గ్రీన్ ఫీల్డ్ హైవేను రద్దు చేయాలన్నారు. బాధిత రైతులకు ఎకరానికి రూ. 10కోట్లు నష్టపరిహారం అందించాలని, టోల్ ప్లాజా రుసుము 70శాతం రైతులకు చెల్లించాలని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గ్రీన్ ఫీల్డ్ హైవేకు మేము భూములు ఇవ్వడానికి మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నామన్నారు.మా డిమాండ్లు పరిష్కరించి సరైన నష్టపరిహారం అందించాలని లేనిపక్షంలో ఆత్మహత్యలే తమకు శరణ్యమన్నారు.

## ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి

నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్ష



2లో

# ముందస్తు పోలీసుల అక్రమ అరెస్టులు సరికాదు

పలు పార్టీల నాయకుల ఆరోపణ



**ప్రజాపక్షం/చిట్యాల:** నిరుద్యోగుల చలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పలు పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ యూత్ అధ్యక్షుడు జన్నె యుగేందర్, బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, బీజెవైఎమ్ జిల్లా అధ్యక్షుడు గొర్రె శశీ కుమార్, ఏబివిఎస్ఎఫ్ నాయకులు గోల్కొండ సురేష్, బీజేవైఎం యువమోర్చా మండల నాయకులు జానర్ల కుమార్ లను స్థానిక పోలీసులు అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. పలు పార్టీలనాయకులు,ఇతర సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల కాలంలోనే తెలంగాణ ఉద్యమకారులను, నిరుద్యోగులను,యువజన, విద్యార్థి నాయకులకు భయపడి అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలకై ఆమరణ దీక్ష చేస్తున్న ఉస్మానియా విద్యార్థి నాయకుడు మోతిలాల్ పైన నిరుద్యోగులపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంతటి దుర్మార్గమైన చర్య ఎక్కడ కూడా లేదని ఆరు నెలల కాలంలోనే ఉద్యమ నాయకులకు, విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని, డీఎస్సీ ఉద్యోగాలు పెంచాలని నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధనకై శాంతియుతంగా అడుగుతుంటే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని, తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డీఎస్సీ ఉద్యోగాలు పెంచాలని గ్రూప్ 1, 2, 3, 4, ఉద్యోగాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ముదిరాజ్‌లను బిసిఎలో చేర్చాలి



**ప్రజాపక్షం/వెంకటాపూర్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల తహసీల్దారు కార్యాలయంలో వినతిపత్రాలు సమర్పించడానికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ పిలుపు మేరకు సోమవారం మండలంలోని తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టడారు. ఈ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి ముదిరాజులందరూ ఏకమై రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దారు కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా ములుగు జిల్లా వెంకటాపూర్ తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ములుగు డిస్ట్రిక్ట్ ఫిషరీస్ అధ్యక్షులు సాధు ర ఘు, జిల్లా డైరెక్టర్లు అల్వాల ఐలయ్య, శంకర్, ము దిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి నరస య్య, పిట్టల వెంకట స్వామి, గౌరవాధ్యక్షులు శానబోయిన వెంకట మల్లయ్య, బండి నరసయ్య, ఎద్దు రాజ్‌కుమార్, గుండు సారంగపాణి, బొమ్మిడి రాజన్న రెడ్డి, గణపతి, అల్వాల కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న వారిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/వాజేడు:** కోడిపందాలు ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసిన సంఘటన వాజేడు మండలంలో సోమవారం చోటు చేసుకుంది. వాజేడు ఎస్ఐ రుద్రారపు హరీష్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా వాజేడు మండలం చింతూరు గ్రామ పంచాయతీలో గల గర్రగూడెం, లక్ష్మీ పురం గ్రామం శివారులో చెరువు దగ్గర కొంత మంది వ్యక్తులు కోడి పందాలు నిర్వహిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు పై అధికారుల ఆదేశాల మేరకు వెళ్ళగా పోలీసు వారిని చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకొని 14 మందిని అదుపులోకి తీసుకొని వారి దగ్గర ఉన్న 5 కోడిపుంజులు, 4 కత్తులు, రూ.28900 నగదును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** వరదలతో ప్రజలకు నష్టపోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పస్రా ఎస్ఐ కమలాకర్ అన్నారు. మంగళవారం రాఘవపట్నం గ్రామంలో గ్రామస్తులతో వరదల పట్ల అవగాహన కార్యక్రమాన్ని పస్రా ఎస్ఐ కమలాకర్ నిర్వహించారు. వర్షాకాలం సంభవించు వరదలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు రాఘవపట్నం గ్రామాన్ని సందర్శించారు. గత అనుభవాల దృష్ట్యా గ్రామంలో వరద తాకిడి పెరిగితే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో గ్రామస్తులకు సూచనలు చేశారు. ఏదైనా ప్రమాదం అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వరద ముంపుకు గురికావడానికి అవకాశం ఉన్న ప్రాంతాల వారు వర్ష తీవ్రత బట్టి వరద తాకిడిని అంచనా వేస్తూ ముంపు ప్రాంతాన్ని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాల్సి ఉంటుందని చెప్పారు.

# ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** అభం ,శుభం ఎరుగని ఓ ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి చేసిన నిందితుడికి కోర్టు 20 ఏండ్ల జైలు శిక్ష విధించింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పటాన్చెరు పట్టణం అల్విన్ కాలనీకి చెందిన ఇటాక్యాల నవీన్ (30) పక్కన ఇంట్లో ఉన్న ఓ ఐదేళ్ల బాలికపై అత్యాచారం చేశాడు. బాధితురాలు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు 2018 లో అప్పటి ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించి న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఈ కేసుకు సంబందించి సోమవారం జిల్లా ఫోక్సో కోర్టులో న్యాయమూర్తి కే జయంతి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కృష్ణ వాదనలను విన్న న్యాయమూర్తి నిందితునిపై నేరం ఋజువు కావడంతో 20 ఏళ్ల జైలు శిక్షతో పాటు 20 వేల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చింది. జరిమాన కట్టని యెడల మరో సంవత్సరం పాటు జైలు శిక్ష పొడగించబడుతుందని తీర్పు నిచ్చారు. నిందుతునికి శిక్ష పడేలా కృషి చేసిన డీఎస్పీ సీతారాం ,సీఐ ప్రభాకర్ కోర్టు ఎస్సై కె. సత్యనారాయణ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశం, కోర్టు కానిస్టేబుల్ కిషన్‌లను జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అభినందించారు.

# ప్రభుత్వ నిషేధిత గుట్కా పట్టివేత

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు దౌల్తాబాదులో బస్టాండ్ ఎదురుగా గల దేవులపల్లి గ్రామానికి చెందిన మన్నె పందరి అనే వ్యక్తి పాన్ డబ్బాలో ప్రభుత్వ నిషేధిత గుట్కా తంబాకు అమ్ముతున్నాడని సమాచారం మేరకు హత్నూర ఎస్సై ,సిబ్బందితో వెళ్లి తనిఖీ చేయగా అతని వద్ద ప్రభుత్వ నిషేధిత గుట్కా తంబాకు పాన్ మసాల ప్యాకెట్లు లభించగా వాటిని ఇద్దరు వ్యక్తుల సమక్షంలో పంచనామా చేసి స్వాధీన పరుచుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనదని పోలీసులు తెలిపారు. వీటి విలువ రూ.30వేల వరకు ఉంటుంది. ప్రభుత్వం నిషేదించిన ఇట్టి గుట్కాలను తం బాకు పదార్థాలను ఎవరు కూడా అమ్మరాదని పోలీసు వారి తరపున హెచ్చరించినారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుట్కాలను అమ్మినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే 100 ,పోలీస్ స్టేషన్ 8712661845 ,87126 586 752 లకుఫోన్ చేసి తెలవలెనని హత్నూర ఎస్సై తెలిపారు.

# సంఘం సభ్యుడికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఆదర్శ రైతు పొదుపు సంఘం సభ్యులు ఎండి. జహంగీర్ తండ్రి పెద్ద యాకుబ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను సంఘం సభ్యులు సోమవారం పరామర్శించి 5000 రూపాయల ఆ ర్ధిక సహాయం అందించారు. అధ్యక్షులు సిరికొండ వెంకన్న, సంఘం సభ్యులు ఎండీ. నాసర్ (పాల ) డా॥ వెంకట మల్లయ్య, ముద్రబోయిన శ్రీనివాస్, కమ్మగాని సోమయ్య, ఎండీ. యాకుబ్ పాషా, సత్తార్, జలీల్, సిరికొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట



**ప్రజాపక్షం/ కమలాపూర్:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ భీమదేవరపల్లి కమలాపూర్ మండలంలో సిడిపివో పి. స్వరూప అధ్యక్షతన కమలాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ టీచర్స్, మహిళా సంఘాల మహిళలు, అంగన్‌వాడీ లెవెల్ మానిటరింగ్ సపోర్టివ్ కమిటి సభ్యుల సహకారంతో ర్యాలీలలో "ప్రైవేట్ బడి వద్దు అంగన్ వాడీ ముద్దు "తల్లిబిడ్డల సంక్షేమం అంగన్‌వాడి ఆశయం" అమ్మ ప్రేమ నిస్తుంది అంగన్‌వాడీ అభివృద్ధి ఇస్తుంది" అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జాతీయ నూతన విద్య విధానం ప్రకారంగా అంగన్‌వాడీ కేంద్రంలో చెప్పే పాఠ్య ప్రణాళిక పది అంశాల ద్వారా ఆట పాటలతో పిల్లలలో సమగ్ర అభివృద్ధి చెందే కార్యక్రమాలు చెప్పడం జరుగుతుందని అలాగే ప్రైవేట్ స్కూల్ దీటుగా అంగన్‌వాడీ బోధన ఉంటుందని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లల అందరిని రెండున్నర నుండి ఐదు సంవత్సరాల పిల్లలని అంగన్‌వాడీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శిరీష, అంగన్‌వాడీ టీచర్స్ పద్మ, పద్మకుమారి, ఉమ, శ్రీలత, పూర్ణిమ, రజిత, తిరుమల, అంకూస్ బీ, హెల్పర్ విజయ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను చేర్పించాలి

సిడిపిఒ డెబోర



**ప్రజాపక్షం/రాయపర్తి:** రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని సిడిపిఓ డెబోర అన్నారు. అమ్మ మాట అంగన్ వాడి బాట అనే కార్యక్రమం లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ లో పిల్లలను నమోదు చేయంచి వారి భవిత కు పునాది వేయాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం, విద్య, భద్రత లభిస్తుందని అన్నారు.అమ్మ స్థానంలో ఉన్న అంగన్‌వాడీ సిబ్బంది, పిల్లలకు అమ్మ ప్రేమను పంచేలా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిందని అందులో భాగంగానే అంగన్వాడీలోని పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు ఆట పాటల ద్వారా విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గారే కృష్ణమూర్తి, అంగన్వాడి సూపర్వైజర్ సత్యవతి, ప్రవీణ్ రెడ్డి, ఉప్పలయ్య, శ్రీనివాస్, కృష్ణవేణి, కవిత, విజయ రాణి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేసే వరకు పోరాడుతూనే ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డు సత్యం కన్వెన్షన్ హాల్‌లో సమగ్ర కులగణన సాధన యాత్ర సభ ఉంటుందని, ఈ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ కులస్థులందరూ కులాలకతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కులగణన సాధన యాత్ర సభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ఆనందం, డి.మల్లయ్య, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి. యాదగిరి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రవీందర్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభారాణి, బీసీ సంక్షేమ సం ఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు అశోక్ గౌడ్, మధు, రాము, నాగరాజు, శ్రీనివాస్, రవి, రమేష్, అనిల్, రాధిక, ప్రమోద, రాజేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిషేధిత గుట్కాపై ఉక్కుపాదం

జిల్లా ఎస్పి చెన్నూరి రూపేష్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :**ప్రభుత్వ నిషేదిత గుట్కా ,పాన్ మసాలా అక్రమ రవాణా పై స్పెషల్ టాస్కోర్స్ పోలీసుల ఉక్కు వాదం మోపినట్లు జిల్లా ఎస్పీ రూపేష్ తెలిపారు. సుమారు 34,94,400 రూపాయల విలువ గల నిషేదిత గుట్కా పాన్ మసాలా స్వాదీనం చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిని ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల ఆసాంఘీక చట్ట వ్యతిరేఖ కార్యాకలాపాలను అరికట్టేందుకు జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చడమే లక్ష్యంగా స్పెషల్




టాస్క్ పోర్స్ పోలీసు బృందాలు జిల్లా వ్యాప్తంగా విస్తత స్థాయిలో దాడులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ దాడులలో భాగంగా 14 జులై తేది వరకు మద్యానం 3.30 గంట సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు కంకోల్ టోల్ గేట్ వద్ద ఎన్ హెచ్ 65 రోడ్పై మునిపల్లి పోలీసు స్టేషన్ ఇంచార్జీ ఎఎస్ఐ ఏసయ్య తన సిబ్బందితో కలిసి కంకోల్ గ్రామ శివారులో గల డెక్కన్ టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీ చేయుచుండగా ఒక డిసిఎం నెంబర్ టీఎస్ 01యుఎ 5009 గల దానిలో ప్రభుత్వ నిషేదిత గుట్కా తంబాకును అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

## మొరాయిస్తున్న బిఎస్ఎన్ సెల్ సేవలు

పరిస్థితి ఇలాగే కొనసాగితే మనుగడకే ప్రమాదం

**ప్రజాపక్షం/ సంగారెడ్డిప్రతినిధి:** గత కొద్ది రోజులుగా బిఎస్ఎన్ ఎల్ సెల్ సేవలు మురాయిస్తుండంతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. ఈ విషయాలపై స్థానిక టెలికం శాఖ అదికారులు వద్ద పిర్యాదులు చేసిన స్పందన ఉంటడం లేదని, వినియోగదారులు పాపోతున్నారు. ఎన్నికలకు మునుపు బాగా పని చేసిన బిఎవఎన్ఎల్ సేవలు ఫలితాల అనంతరం బాగా మోరాయిస్తున్నాయని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సేపథ్యంలో కొందరు ఏకంగా బిఎస్ఎన్ఎల్ నుంచి ఇతర సేవలు వైపు దృష్టి పెట్టడం జరుగుతుంది. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెల్ వన్ టవర్లు చినుకు పడ్డ విద్యుత్ సరపరా ఆగిపోతే ఆయా పరిసరాల్లో సల్పం సేవలు దూరమవుతున్నాయి. ఈ విషయాలపై జిల్లా అదికారులు తిరుపతి ఎంపి గురుమూర్తి ఇతర అధికారులు చర్యలు తీసుకుని సెల్ వన సేవలు మెరుగుపరచాలని పరిస్థితి ఇలాగే కొనసాగితే బిఎస్ఎస్ఎల్ సేవల మనుగడ ప్రమాదంగా మారిందని వినియోగదారులు పాపోతున్నారు.

## బ్యాటరీ దొంగలను పట్టుకున్న పోలీస్‌లు

**ప్రజాపక్షం/ధర్మసాగర్:** గత కొద్ది రోజులుగా ధర్మసాగర్,చిలుపూర్,రఘునాథ్పల్లి,జనగామ,బచ్చన్నపేట,చౌటుప్పల్.టిప్పర్,లారీలు ట్రాక్టర్ బ్యాటరీలు గుర్తి తెలియని వారు ఎత్తుక పోవటం జరుగుతుందని పోలీస్ స్టేషన్‌లో కేసులు నామోదు చేయటం జరిగిందని సోమవారం వేహికల్ చెకింగ్‌లో పట్టు కోవడం జరిగిందని స్థానిక సిఐ మహేందర్ అన్నారు.హనుమకోండ జిల్లా ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సిఐ మహేందర్ తెలిపిన వివాల ప్రకారం ఈనేల 15న సిఐ మహేందర్,ఎస్ఐ రాజు,నరసింహారావు,ఎఎస్ఐ పోచయ్య,క్రైమ్ సిబ్బంది సంపత్,కరుణకర్ లు రాంపూర్ ఐవే రోడ్డు విఎంఆర్ కాలేజి అంబెత్కర్ సెంటర్ వద్ద వాహనలు తనకీ చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి రెడ్ కలర్ హుందాయి ఐ20కారులో అతి వేగంగా వస్తు పోలీస్ వారిని చూసి వాహనాన్ని అపకుండా వెళుతుండగా ఆపి తనకి చేయగా అందులో 12బ్యాటరీలుఉన్నాయని అన్నారు. వాహనాన్ని నడుపుతున్న వ్యక్తిని విచారించాగ మెడిశెట్టి నాగేశ్వర్‌రావు,తండ్రి సుబ్బారావు గ్రామం రంగనాయకపురం మండలం తాళ్ళరేవు తూర్పు గోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అని తెలిపారు మొత్తం 25బ్యాటరీలు కాగా ధనలక్ష్మి రైస్ మిల్ వేనుకల చెట్ల పోదల్లో అంజా,రూ 1,50000 విలువ కలిగిన బ్యాటరీలు ఉన్నాయని తెలిపారు.వారిని జుడీష్యల్ కస్టడీకి రిమాండ్‌కు పంపిడం జరిగిందని తెలిపారు.

## డిహెచ్‌పిఎస్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** దళిత హక్కుల పోరాట సమితి హసన్ పర్తి మండల కమిటిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డీహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులుగా వాస్కుల భరత్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా బుడిగ కమలాకర్, సహాయ కార్యదర్శిగా పుట్ట శేఖర్, కోశాధికారిగా యాసారపు ఎల్ల స్వామి, కార్యవర్గ సభ్యులుగా పుట్ట శ్రీను, చింతల రాజ్‌కుమార్, చుంచు రాజు, చుంచు కొమురయ్య, చుంచు పవన్ కళ్యాణ్, ఎర్ర విజయ్, పుట్ట నితిన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనిగరపు రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీహెచ్‌పిఎస్ అధ్యక్షులు నిమ్మల మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రొంటాల దేవా ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ దళితులపై దాడులను అరికట్టాలని దళిత బందుకు బదులు అంబేద్కర్ బందు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత




**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం లారీని పోలీసులు ఆదీనంలోకి తీసుకున్నారు. సోమవారం జగదేవ్‌పూర్‌లో బుద్ద రాములు, గుర్రాల రాములు ఎలాంటీ అనుమతి లే కుండా లారీలో తరలిస్తున్న 80 క్వింటాళ్ల బియ్యంను నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ చంద్రమోహన్ తన సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ఇద్దరిపై కేసునమోదు చేసి విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

**ప్రజాపక్షం/రామాయంపేట:** చిన్నారులు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సృజన అన్నారు. అమ్మమాటఅంగన్వాడి బాట కార్యక్రమాన్ని రామాయంపేట పట్టణంలోని అంగన్వాడి పాఠశాల 13వ సెంటర్‌లో సోమవారం ప్రారంబించారు. ఈనెల 15 నుండి 20వ తేది వరకు ఈకార్యక్రమం కొనసాగుతుంది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులను అంగన్వాడిల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పల్లె దేవలక్ష్మి, చిన్నారుల తల్లులు, గర్భిణీలు, కిషోర బాలికలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/కొడకండ్ల:** విద్యార్థులకు కనీస వసతులు, సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తహశిల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ సున్నపోజు ఉత్తేజ్ మాట్లాడుతూ మండలంలోని బాయ్స్‌హాస్టల్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్స్‌లో మధ్యాహ్న భోజనం సరిగ్గా పెట్టడం లేదని, రాళ్లతో పురుగులతో భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. జెడ్పీహెచ్ఎస్ స్కూల్లో తగిన ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహశిల్దార్‌ను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాహుల్, స్వామి, సాయి, సురేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

**ప్రజాపక్షం/రామాయంపేట:** ప్రజలు శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలని రామాయంపేట సిఐ వెంకట్‌రాజాగౌడ్ అన్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో మొహర్రం సందర్భంగా పీస్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ప్రజలు సమన్వయంతో శాంతియుత వాతావరణంలో ఉండాలన్నారు. ఉత్సవాల్లో మద్యం సేవించి నృత్యాలు చేస్తే ప్రమాదాలు సంబవించే అవకాశాలు ఉంటాయన్నారు. పీస్ కమిటి సమావేశానికి పట్టణ ప్రజలు హాజరయ్యారు.

## పార్కు స్థలంలో అక్రమంగా కట్టిన ఇండ్లను తొలగించాలి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి-ప్రతినిధి:** పార్కు స్థలంలో అక్రమంగా కట్టిన ఇం డ్లను వెంటనే తొలగించాలంటూ కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ చిన్నా ముదిరాజ్ ఆద్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని చక్రపురి కాలనీలో సర్వే నెంబర్‌లు 12 6,127, 128,129,135,136,137,152,152 హుడా లే అవుట్ పార్కు స్థ లంలో అక్రమంగా 4 ఇండ్ల నిర్మానాలు చేపట్టారన్ని ఈ అక్రమ నిర్మాణాన్ని వెంటనే అపాలని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న ముదిరాజ్ బాల మురళీ కృష్ణ, జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విబాగానికి ఇదే విషయంపై గతంలో రెండు సార్లు పిర్యాదు చేశామని తెలిపారు. అక్కడ మున్సిపల కమీషనర్ పిర్యాదును పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. అందువల్ల జిల్లా కలెక్టర్‌కు చక్రపురి కాలనీలో జరుగుతున్న అక్రమాలను దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఇట్టి కబ్జాదారులపై వెంటనే చర్యలు జరిపేలా అప్ర్యూవల్ లా ఔట్ లోని పార్క్ స్థలాన్ని పరిశీలించి పార్కులోకి చొరబడి కడుతున్న నాలుగు ఇండ్లను కూల్చివేసి అక్రమంగా కట్టడాలు దృష్టికి తెచ్చారన్నారు.

## కుడా చైర్మన్‌ను కలిసిన ఎంపి, ఎమ్మెల్యేలు, నాయకులు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ఇటీవల నూతనంగా కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డిని నియమితులయ్యారు. సోమవారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, ఏఐసీసీ ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్, నర్సంపేట, మహబూబాబాద్ ముఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో మొక్కలు నాటిన వైద్యులు



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం వనమహోత్సవ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా.ముతీర్ రహమాన్ మాట్లాడుతూ మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్లను పెంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అవకాశం ఉన్న చోట మొక్కలను నాటి పరిరక్షించాలని, తద్వారా రాబోయే తరాల మనుగడను కాపాడినవారమవుతామని అన్నారు. . ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా, వైద్య సిబ్బంది కెఎల్ఎన్ స్వామి, సుజన, స్వర్ణలత, మౌనిక, పద్మ, రజిత, సుధీర్, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు కృషి చేయాలని శివ్వంపేట ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన శివ్వంపేట పోలీస్‌స్టేషన్‌లో గ్రామస్థులతో పీస్ కమిటి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాబోయే పండగలను హిందూ, ముస్లీం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎక్కడ కూడా అల్లర్లు జరగకూడదన్నారు. పోలీసులు ఉన్నారు.

## కుడా చైర్మన్‌ను కలిసిన బిసి నాయకులు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** వరంగల్ కుడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఇనుగాల వెంకట్రామ్ రెడ్డిని ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు, బీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన రేగుల శివరాం, పెండ్లి రవిందర్‌లు హన్మకొండలోని కుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దమ్మ గుడి నిర్మాణాని భూమి పూజ

**ప్రజాపక్షం/రేగోడ్:** పెద్దమ్మ దేవి ఆలయం, గంగమ్మ దేవి ఆలయం నిర్మాణానికి సోమవారం రేగోడ్ మాజి పిఎస్ఎస్ చైర్మన్ శ్యామ్ రావు కులకర్ణి డైరెక్టర్ నాగేంద్రర్ రావు భూమి పూజ చే శారు ఈ ఆలయ నిర్మాణానికి దాదాపు 20లక్ష విలువ చేసే అరుగుంటల భూమిని చైర్మన్ శ్యామ్ రావునాగేంద్రర్ రావు విరాళంగా అందజేశారు రేగోడ్ ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో పెద్దమ్మ గంగమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టరు .

# డంపింగ్ యార్డు పరిశీలన

### మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త



**ప్రజాపక్షం/గజ్వేల్:** పట్టణ శివారులోని డంపింగ్ యార్డును మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త సోమవారం పరిశీలించారు. అలాగే డంపింగ్ యార్డు సమీపంలోని హరితహారంలో భాగంగా నాటిన చెట్లు, పూల మొక్కలను సంరక్షించే బాధ్యత మున్సిపల్ దేనని స్పష్టం చేశారు. సేకరించిన తడి చెత్త, పొడి చెత్త పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సూచించారు. అలాగే 6వ వార్డు లోని సంగుపల్లిలో మురికి కాల్వ సమస్యను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ నరసయ్య, మున్సిపల్ ఏఈ శ్రీధర్ రెడ్డిలను ఆదేశించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, తాగునీరు కలుషితం కాకుండా చూడాలని స్పష్టం చేశారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై పట్టణ ప్రజలను కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది చైతన్యం చేయాలని వివరించారు. వారి వెంట కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ మున్సిపల్ కమిషనర్ నర్సయ్య, ఏఈ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గొరిశెట్టి అధ్యక్షతన వేలేరు గ్రామానికి చెందిన మాడిశెట్టి సంపత్ 2009 సంవత్సరాల నుండి మండలప్రజాపరిషత్ పాఠశాల విద్యార్థులకు,జిల్లాప్రజాపరిషత్పాఠశాల విద్యార్థులకు ప్రతీసంవత్సరం నోటుబుక్కులు పంపిణీచేస్తున్నారు ఈసందర్భంగా రాజన్న మాట్లాడుతూ మాడిశెట్టి సంపత్ వేలేరు బాస్తవ్యుడు కాబట్టి తనవంతుగా ప్రభుత్వపాఠశాలలో చదివే విద్యార్థులు దాదాపుగా ఆర్థికంగా వెనకబడిఉంటారనే ఉద్దేశంతోనే తనకు తోచినంతగా విద్యార్థులభవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాడిశెట్టి సంపత్,మాడిశెట్టి సోమలక్ష్మి దంపతులు సహాయసహకారాలు చేయడం సంతోషకరమని అన్నారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గొరిశెట్టి రాజన్న,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలాభాయి ,మాడిశెట్టి సంపత్ పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి అండ



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన టెన్త్‌క్లాస్ విద్యార్థిని విద్యార్థులు 2003—2004 సంవత్సరం క్లాస్‌మెట్స్ అందరూ కలిసి మిత్రులకు సహాయం చేయడంలో ముందున్నారు. గుండ్రపల్లి గ్రామానికి చెందిన వీళ్ళందరిలో ఒకరు క్లాస్‌మెట్ బొంత శ్రీనివాస్ పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదంలో సంవత్సరం క్రితం మరణించాడు. వారి కుటుంబం పిల్లలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలిసి 2003—2004 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు వారి కుటుంబానికి అండగా నిలబడి ఆర్థిక సహాయం రూపంలో రూ.30వేల బొంత శ్రీనివాస్ కుమార్తె అక్షిత( 14) పేరు మీద పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి స్నేహం విలువను తర్వాత కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. గతంలో కూడా చాలాసార్లు 2003—2004 ఎస్ఎస్‌సి బ్యాచ్ జడ్పీఎస్ఎస్ మిత్రులందరూ కలిసి మరణించిన మిత్రుల కుటుంబాలకు, ఆపదలో ఉన్న మిత్రులకు ఆర్థికసాయం చేసి అండగా నిలబడ్డారు. స్నేహం అనేది చదువుకున్న రోజుల్లో అయిపోయేది కాదని స్నేహం అనేది బతికున్నంత వరకు ఒకరికొకరు తోడుగా ఉంటుందని జడ్పీఎస్ఎస్ నెక్కొండ ఎస్ఎస్‌సి బ్యాచ్ 2003..04 స్నేహితులు ఆదర్శంగా నిలుస్తున్నారు.

## గ్రామాలలో మలేరియా సర్వే



**ప్రజాపక్షం/వాజేడు:** ములుగు జిల్లా వాజేడు మండలం కొంగల, ఏడ్జెర్లపల్లి, ముత్తారం గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సోమవారం ఇంటింటికీ మలేరియా సర్వే చేసి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సర్వేలో భాగంగా జ్వరం వచ్చిన వ్యక్తులకు దగ్గరికి వెళ్ళి పరీక్షల కొరకు వైద్యశాలకు రావాలని సూచించారు. అలాగే దోమల కుట్టకుండా చూసుకోవాలని దోమ తెరలు ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని, నిల్వ ఉన్న నీరును పారబోయాలని వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వీధి కుక్కల నుండి దూరంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే జ్వరం వస్తే వైద్యశాలకు రావాలని వచ్చి వైద్య పరీక్షలు చేసుకోవాలని, అలాగే మధుమేహం, రక్తపోటు ఉన్న వ్యక్తులు తప్పనిసరిగా నెలసరి మందులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కోర మహేందర్, సిహెచ్ఓ సూర్య ప్రకాష్, హెల్త్ సూపర్‌వైజర్ కోటిరెడ్డి, రమణ, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, ఏఎన్ఎం ఛాయాదేవి, కన్యాకుమారి ఆశా కార్యకర్తలు, నాగమణి, నాగలక్ష్మి , వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కొడిపల్లిలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట



**ప్రజాపక్షం/కొడిపల్లి :** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొడిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రాలలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీని సోమవారం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు కమల, ఫారీదా, సుమిత్ర, నిర్మల, రాజియా, చిన్నారులతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని తెలియపరుస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల ఆయాలు చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరన్న ఆలయ అర్చకులుగా సందీప్ నియామకం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో అర్చకులుగా నియమితులైయ్యారు. ఈమేరకు సోమవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉత్తర్వులు జారీచేయగా ఆలయ ఇఒ కిషన్ రావు ఆయనకు నియామకపత్రం అందజేసారు. దేవాలయంలో ముఖ్య అర్చకులుగా సేవలందించిన నందనం సదానందం మృతిచెందగా కారుణ్య నియామకం కింద పెద్ద కుమారుడు సందీప్ అర్చకులుగా బాధ్యతలు అప్పగించారు. తన నియామకానికి సహకరించిన దేవాదాయ కమిషనర్ హనుమంతరావు, ఆదనపు కమిషనర్ కూరాకుల జ్యోతి, ప్రాంతీయ సంయుక్త కమిషనర్ రామకృష్ణారావు, వరంగల్ జోన్ ఉప కమిషనర్ శ్రీకాంత్ రావు, సహాయ కమిషనర్ రామాల సునీతలకు ధన్యవాదాలు తెలిపారు. అర్చకులుగా నియమితులైన సందీప్‌కు ఆలయ అర్చకులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఉప ప్రధాన అర్చకులు కె.రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్ శరత్చంద్ర, శివకుమార్, శ్రావణ్ కుమార్,సిబ్బందిరవీందర్,సంజీవరావుపాల్గొన్నారు.

# పిల్లలు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఎదిగే పిల్లలు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని బిట్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. జిల్లాలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ భూపాలపల్లి లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ రెడ్డి హాజరై ఫుడ్ స్టాల్లో ఉన్న పదార్థాలను రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలలో న్యూట్రీషియస్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని, దానివల్ల కలిగే లాభాలను, ఎలాంటి ఫుడ్ తీసుకుంటే పిల్లల్లో ఎదుగుదల ఉంటుందని పలు అంశాలపై ఆయన సూచన చేశారు. ఎదుగుతున్న పిల్లలకు పౌష్టిక ఆహారం ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచన ఇచ్చారు.ప్రధానోపాధ్యాయులు ఎన్.రాజేష్ కుమార్ చౌదరి, ఉపాధ్యాయులు భార్గవి, సుప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్‌కు నిండుప్రాణం బలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డ ఓ వ్యక్తి అప్పులపాలై రైలు కింద పడి నిండు ప్రాణాన్ని బలితీసుకున్న సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు, జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ద్యావర రాజు (38) దక్షిణ మధ్య రైల్వే విభాగంలో గ్యాంగ్‌మెన్‌గా నిడిగొండలో విధులు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసగా మారిన రాజుకు అప్పులు పెరిగిపోవడంతో ఏం చేయాలో తోచక క్షణికావేశంలో రఘునాథపల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్లి ఎదురుగా వస్తున్న గోరఖ్ పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద తలపెట్టి ఆత్మహత్య చేసుకోవడంతో తల, మొండెం తెగిపడి చనిపోవడం జరిగింది. ఈ సంఘటన సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్ట్‌మార్టం నిమిత్తం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్ట్‌మార్టం అనంతరం జీఆర్పీ పోలీసులు మృతదేహాన్ని కు టుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. మృతునికి భార్య మాధవి, కొడుకు యశ్వంత్, కూతురు అపూర్వలున్నారు.

## భూమి వివరాలు తెలపాలని తహసీల్దార్‌కు వినతి



**ప్రజాపక్షం/కొహెడ:** సిద్దిపేట జిల్లా కొహెడ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమి వివరాలు తెలపాలని బిజెపి కొహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, బిజెపి శ్రేణులతో కలిసి తహసీల్దార్ సరేఖకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే ప్రభుత్వ కార్యాలయాలు పక్క గ్రామాలకు తరలిపోతున్నాయని, కొహెడ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎంత ప్రభుత్వ భూమి ఉందో రెవెన్యూశాఖ లెక్కతీసి గ్రామ పంచాయతీకి తెలియజేస్తే, మరిన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాలు పక్క గ్రామాలకు తరలిపోకుండా కాపాడినవారు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ల శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, కొండబత్తిని సతీష్, ముంజ సాగర్, బండ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ సూర్య ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**ప్రజాపక్షం/జనగామ టౌన్:** లయన్స్‌క్లబ్ జనగామ సూర్య ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని చీటకోడూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్ట్స్, బ్యాడ్జిలు పంపిణి చేశారు. అలాగే క్లౌం రోడ్డులోని మార్కండేయ దేవస్థానం దగ్గర హరితహారంలో భాగంగా మొక్కలు నాటి హరితహార కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీహర్షనగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజినల్ చైర్ పర్సన్స్ లయన్ రవీందర్‌రెడ్డి, అధ్యక్షులు లయన్ నల్ల యాదగిరి, సెక్రటరీ లయన్ ఎళ్ల సతీష్, ట్రెజరర్ లయన్ బెజ్జం రమేష్, సభ్యులు పాల్గొన్నారు.